# ఘనవ్యర్థాల నుండి సంపద సృష్టి

## SOLID WEALTH PROCESSING CENTER






పారిశుద్ధ్యం నిర్వహణ అనేది గ్రామ పంచాయతీ ప్రాధమిక భాద్యత. పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా సంపద సృష్టించడం అనేది గ్రామ పంచాయతీల చరిత్రలో నూతన అధ్యాయనంగా చెప్పవచ్చు. అందుకే చెత్త,చెత్త కాదు సద్వినియోగం చేస్తే సంపద

అన్నారు.పారిశుధ్య నిర్వహణ అనేది ఘన,ద్రవ వ్యర్ధాల సమర్ధ వంతమైన నిర్వహణ ద్వారానే సాధ్యం గ్రామ పంచాయతీ పారిశుధ్య నిర్వహణ చేయకపోతే ప్రజలు అనేక అనారోగ్య, ఆర్ధిక భాదలను ఎదుర్కొంటారు.కాబట్టి సమగ్ర నిర్వహణ చేయాలంటే ద్రవ వ్యర్ధాల నిర్వహణలతో పాటు సమర్ధ ఘన వ్యర్ధాలు  నిర్వహణ చేయాలి, ఆ నిర్వహణ ఎలా చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఘన వ్యర్ధాల నిర్వహణ విధానంలో అత్యంత ఆధునిక పోకడలతో అమలు చేస్తూ భారత దేశ స్థాయిలోని విశిష్ట గుర్తింపును పొందింది.దశల వారిగా పంచాయతీలలో అమలు చేసి జిల్లాకి మొత్తం 10 గ్రామ పంచాయతీలను మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్ధింది.మూడవదశలో ఆంధ్రప్రదేశ్ లో గల అన్ని పంచాయతీలలో చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.

ఘన వ్యర్ధాల నిర్వహణ కొరకు సాలిడ్ వేస్ట్ ప్రోసెసింగ్ సెంటర్ పేరుతో షెడ్ లను నిర్మించుకొని వాటికి అవసరం మైన సౌకర్యాలను సమకూర్చుతున్నారు.ఉపాధి హామీ నిధులతో షెడ్ ను నిర్మించుకోవడం, గ్రీన్ అంబాసిడర్ల జీతాలు షెడ్ పరిసరాలలో పి.ఐ.డి.పి. పథకం ద్వారా చదును చేయుట,నాడేప్ కంపోస్ట్ పిట్లు నిర్మాణం చేపట్టుట జరుగుచున్నది.దీనికి అధనంగా షెడ్ వద్ద ఘన వ్యర్ధాల నిర్వహణ,సేకరణ,రవాణాకు కావలసిన సౌకర్యాలను గ్రామ పంచాయతీ  సాధారణ, 14వ ఆర్ధిక సంఘం మరియు పెర్ఫార్మెన్స్ నిధులు వంటివి ఉపయోగించుకొని చెత్త బుట్టలు, మూడు చక్రాల రిక్షాలు, విద్యుత్,నీటి సౌకర్యం,టాయిలెట్ సౌకర్యం, కావలసిన పనిముట్లు వంటి సౌకర్యాలను సమీకరించుకోవడం జరుగుచున్నది.

ఇప్పుడు మన షెడ్ నిర్మిమ్చుకొనే విధానం,తడి పొడి చెత్తల విధానం,ఊబరైజేషన్ విధానం,ఘన వ్యర్ధాల సేకరణ,రవాణా,వర్మికంపోస్టు అమ్మకం,గ్రామ పంచాయతీని చేత్తరహిత వీధులు,కాలువలు,పరిసరాలును చెత్త రహిత, పేపర్,పాలథిన్ రహిత ప్రదేశాలుగా ఎలా తీర్చిదిద్దు కోవాలో పరిశీలిద్దాం.

# షెడ్ నిర్మాణములో వివిధ దశలు

1.స్థల సేకరణ,2.స్థాలంచదును చేయుట, 3.ఎస్టిమేషన్లు వేసి ఆమోదం పొందుట,4. షెడ్ నిర్మాణ పనులు ప్రారంభం,A.ఉపాధిహామి కూలీల సిబ్బందితో పిల్లర్ గుంతలు తవ్వుట,B.సిమెంట్ పిల్లర్ నిర్మాణం,C.వర్మి తొట్టెల నిర్మాణం, D.పొడి చెత్త వేయు తొట్టెల నిర్మాణం, E.వాచ్ మాన్ షెడ్ నిర్మాణం ,5.పైకప్పు నిర్మాణం,6.నాడెప్ కంపోస్ట్ తొట్టెల నిర్మాణం వంటి దశలలో పూర్తిచేసుకోవచ్చును.

షెడ్ యొక్క పరిమాణం మరియు నిర్మాణము ఆ గ్రామ పంచాయతీ యొక్క జనాభా ప్రాతిపదికన నిర్ణయించి క్రింద చూపిన విధంగా నిర్మించుచున్నారు.




# స్థల సేకరణ



షెడ్ నిర్మాణానికి అనువైన స్థలం,ఊరికి దగ్గరలో కనీసం ఒక కిలో మీటరులోపు,గ్రామ పంచాయతీ వారు మరియు తహసీల్దారు,మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో సేకరించాలి.గ్రామము మధ్యలో నిర్మాణం చేపట్టినట్లు అయితే ప్రజల భాగస్వామ్యం చాలా బాగుంటుంది.అలాగే లే అవుట్లలో గల ఖాళీ స్థలంలో కూడా నిర్మాణం చేపట్టవచ్చును.

# స్థలం చదును చేయుట

స్థలం ఎంపిక అనంతరం,షెడ్ నిర్మించుటకు అనుకూలంగా స్థలంను ఉపాధి హామీ పథకంలో పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ డెవలప్మెంట్ పథకం ద్వారా చదును మరియు ఎత్తుచేసుకోవాలి.

అనంతరం కాంక్రీటు పిల్లర్ల నిర్మాణం చేపట్టాలి.





# పైకప్పు నిర్మాణం

తదనంతరం పైకప్పును తాటి ఆకుల తోగాని, రేకులతోగాని,జి.ఐ.షీట్ తో గాని నిర్మించుకోవాలి.పై కప్పు తాటి ఆకులతో నిర్మించడం వలన చల్లగా ఉండి వానపాముల జీవించేటందుకు అనువుగా ఉంటుంది.ఐతే వాటి నాణ్యత,అగ్ని ప్రమాదాల నేపద్యంలో నూతనంగా జి.ఐ.షీట్ లతో నిర్మాణం చేపడుతున్నారు. పైకప్పులపై చొప్ప మరియు ప్రాకే మొక్కలను నీడకోసం పెంచుతున్నారు.అలాగే షెడ్ లోపల మిద్దెల నిర్మాణం ద్వారా చల్లదనాన్ని కల్పించడం జరుగుచున్నది. మన నాతవరం షెడ్ ను గతంలో తాటి ఆకులతో నిర్మించటం జరిగింది.తరువాత గ్రామ పంచాయతీ నిధుల నుండి దీనిని జి.ఐ.షీట్ తో గాని నిర్మించట మైనది.క్రింది ఫోటోలులో చూపిన విధంగా తీగ మొక్కలు మరియు బయో ఫెన్సింగ్ ఏర్పాటు
చేయవలెను.


నాతవరంలోని చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం





# వర్మి కంపోస్ట్ కుండీల నిర్మాణం

జనాభాకి అనుగుణంగా,ఎస్టిమేషన్ లో ఉన్న ప్రాతిపదికగా,గ్రామ పంచాయితీలో లభ్యమయ్యే కుళ్లేచెత్త ఆధారంగా వీటి సంఖ్యను నిర్ణయించుకొని నిర్మాణము చేపట్టాలి.వీటిని వానపాముల ద్వారా వర్మీకంపోస్ట్ తయారీ చేయుటకు ఉపయోగిస్తారు. వీటిని 3.5*1.73*0.75 మీటర్ల ఘన పరిమానంలో గుంతలు నిర్మించు కోవాలి.

# పొడి చెత్త కుండీల నిర్మాణం










షెడ్ లోపల ఒక వైపు గాని లేదా షెడ్ బయట పైన రేకుతో కూడిన విధంగా గాని 12 రకాల తొట్టెలను నిర్మించుకోవాలి.వీటిని 2.5*2.5*2 అడుగుల కొలతలలో నిర్మించుకోవాలి లేదా గ్రామములో ఉత్పత్తి అవుతున్న పొడి చెత్తల ఆధారంగా కొలతలను పెంచుకోవాలి.గ్రామములో సేకరించిన వివిధ రకాల పొడి చెత్తను కుండీలలో

వేసుకొని,నిండిన అనంతరం పెద్ద మొత్తంలో బేల్ లు క్రింద కట్టుకొని అమ్మకం జరుపుకోవాలి, తద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూర్చుకోవచ్చు.

# కావలసిన వస్తువులు /సౌకర్యాలు

## చెత్త బుట్టలు (Dustbins)



ప్రతి కుటుంబానికి ఓఅక పచ్చ మరియు ఒక ఎరుపు చెత్త బుట్టలను వరుసగా తడి,పొడి చెత్తల కొరకు గ్రామము లో గల అన్ని కుటుంబాలకు ముందుగా సరఫరా చేయాలి.ఈ చెత్త బుట్టలను గ్రామ పంచాయతీ నిధుల నుండి గాని,దాతల్ సహాయంతో గాని సేకరించుకోవాలి.

# త్రిచక్ర వాహనములు (Try cycles)



ప్రతి వేయి మంది జనాభాకు ఒకటి లేదా ప్రతి 250 కుటుంబాలకి ఒకటి చొప్పున కొనుగోలు చేయాలి.ఇవి గ్రామ పంచాయతీ 14 వ ఆర్థిక సంఘం నిధుల నుండి కాని లేదా ప్రభుత్వమే SAC ద్వారా కొనుగోలు చేసి అందచేయటం జరుగుతుంది.ఒక్కో రిక్షా ఒక్కో గ్రీన్ అంబాసిడర్ కు టాగ్ చేయటం జరుగుతుంది.

# గ్రీన్ అంబాసిడర్ల నియామకం

గ్రామ పంచాయతీ జనాభాకు అనుగుణంగా ప్రతి 1000 మంది జనాభా లేదా 250 కుటుంబాలకు ఒకరు చొప్పున నియమించుకోవాలి.వీరు రోజువారి తడి,పొడి చెత్తలను సేకరణ చేస్తారు.వీరి జీతాలు గతంలో 100 రోజుల వరకు ఉపాధి హామీ నిధుల నుండి చెల్లించేవారు.అనంతరం SAC వారి ద్వారా FTOs Generation చేసిన మేరకు చెల్లించటం జరుగుతుంది.ప్రస్తుతం గ్రామ పంచాయతీ నిధులు నుండి మరియు వర్మి ఎరువు అమ్మకం ద్వారా వీరి జీతం చెల్లించాలి.ఇటీవల ఊబరైజేషన్ విధానంలో రైతుల నుండి పేడ సేకరణను ప్రత్యేకంగా చేపట్టనున్నారు.మరియు గ్రీన్ అంబాసిడర్లకు అవసరమైన సేఫ్టీ సామగ్రిని అందజేయాలి.





# వాచ్ మెన్ షెడ్ మరియు వాచ్ మెన్ నియామకం

షెడ్ లోపల వాచ్ మెన్ షెడ్ / స్టోర్ రూం నిర్మాణం చేపట్టాలి. ఒకరిని వాచ్ మెన్ గా షెడ్ కాపలా మరియు నిర్వహణ కొరకు నియామకం చేసుకోవాలి. ఆయన రాత్రి వేలలో నిద్రించు విధంగా వాచ్ మెన్ షెడ్ ను నిర్మాణం చేపట్టాలి.




# వార్డు కమిటీల ఏర్పాటు

గ్రామ పంచాయితీలో పారిశుధ్ద్యం నిర్వహణ,సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ సమర్ధవంతంగా నడవాలన్నా, పరిశుభ్రమైన పంచాయతీలుగా రూపుదిద్దుకోవలన్నా,ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తప్పనిసరి, దీనికొరకు మనం వార్డు స్థాయిలలో వార్డు కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి.ఆ వార్డులో ఉండే వార్డు సభ్యుడు,ఆ వార్డు లో ఉండే స్వయం సహాయక సంఘం సభ్యురాలు, మరియు ఆ వార్డు లో ఉండే ఒక యాక్టివ్ మెంబర్ దీనిలో సభ్యులుగా ఉంటారు. వీరు పారిశుధ్ద్యం పరంగా సారధ్యం వహిస్తూ పర్యవేక్షణ చేస్తారు.

# విద్యుత్ సౌకర్యం



షెడ్ వద్ద వెలుతురు కొరకు లైటింగ్ సౌకర్యం అలాగే యంత్ర పరికరాల నిర్వహణ కొరకు 3 ఫేజ్ తో కూడిన విద్యుత్ సౌకర్యం కల్పించాలి. దీనికి 14 వ ఆర్ధిక సంఘం నిధులు ఉపయోగించుకోవాలి.

# నీటి సౌకర్యం



షెడ్ వద్ద నీటి అవసరాల కోసం ఒక మోటారు తో కూడిన బోరు ఏర్పాటు చేసుకోవాలి.అలాగే సింటెక్స్ ను ఏర్పాటు చేసుకొని నీటి సమస్య లేకుండా చేసుకోవాలి.వీటి కొరకు పెర్ఫార్మెన్స్ గ్రాంటును వినియోగించుకోవాలి.

# ఫెన్సింగ్ మరియు గెట్




రక్షణ మరియు హద్దులు ఏర్పాటు వంటి అవసరాల నిమిత్తం ఫెన్సింగ్ తో కూడిన గేట్ ను ఏర్పాటు చేసుకోవాలి. తద్వారా షెడ్ లోపల కార్యక్రమాలకు విఘాతం కలుగదు.దీనికి గ్రామ పంచాయతీ నిధులు ఉపయోగించుకోవచ్చును.

# టాయిలెట్ సౌకర్యం



ప్రతి షెడ్ వద్ద టాయిలెట్ సౌకర్యం ఉండాలి.స్త్రీ,పురుషులకు వేరు వేరుగా రెండు టాయిలెట్ లను మంచి నాణ్యతతో నిర్మించుకోవాలి.దీనికి గ్రామ పంచాయతీ నిధుల ఉపయోగించుకోవాలి.తద్వారా మంచి పని  వాతావరణం ఉండటం జరుగుతుంది. మరియు శిక్షణల సమయంలో సందర్శకులకు సౌకర్యవంతంగాను ఉంటుంది.

# జాతీయ నాయకుల విగ్రహాలు



జాతీయ నాయకులు అయిన మహాత్మాగాంధీ వంటి వారి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా షెడ్ వద్ద మంచి వాతావరణం మరియు వివిధ జాతీయ ప్రాధాన్యత పర్వదినాలు,పండగలు మరియు ఉత్సవాలను జరుపు కోవడం ద్వారా మంచి ఆలోచనభావనలు కలిగి సంపద కేంద్రం వివిధ కార్యక్రమాలకు ఒక నిలయంగా రూపుదిద్దుకుంటుంది.

# పచ్చదనము మరియు మొక్కల పెంపకము



పచ్చదనం,మొక్కల పెంపకం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం,మనసుకి ప్రశాంతత సంతరించుకుంటుంది,ఆక్సిజన్ అధికంగా ఉత్పత్తి జరిగి చెడు వాయువుల పెరుగుదల తగ్గుతుంది.కూర్చునే బల్లలు,పిల్లలు ఆడుకునే సామగ్రి ఏర్పాటు ద్వారా మన గ్రామంలోనే ఆహ్లాదకరమైన పార్కు ఏర్పాటు చేసినట్లు అవుతుంది మరియు ఎక్కడికో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం వెళ్ళాల్సిన అవసరం రాదు.మొక్కల పెంపకం కొరకు ఉపాధి హామీ పథకం లోగల అవెన్యూప్లాంటేషన్ పథకం,బయోఫెన్సింగ్ వంటి పథకాలను ఉపయోగించుకోవచ్చును.

# అదనపు సౌకర్యాలు

1. లైటింగ్ సౌకర్యం ,2.సీలింగ్ ఫ్యాన్స్, 3.మినీ మైక్ సెట్ ,4.తూకపు మిషన్-1000కే,జీ.ల సామర్ధ్యంగలది,5.సంచులను సీల్ చేయుటకు కుట్టు మిషన్.

# పొడి తడి చెత్తల విధానం

పొడి తడి చెత్తల విధానంలో భాగంగా మనం ప్రతి కుటుంబానికి ఒక ఆకుపచ్చ మరియు ఒక ఎరుపు బకెట్ లను ఇవ్వాలి.వారికి ఫీల్డ్ ఇన్ స్ట్రక్టర్ (Field Insrtuctor)లు, వార్డు కమిటీలు,సంఘ మిత్ర కోర్డినేటర్ లు,అధికారులు ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి తడి పొడి చెత్తలను నూరుశాతం వేరు వేరుగా బకెట్ లలో వేసి గ్రాన్ అంబాసిడర్ కు అందించే విధంగా I.E.C ( INFORMATION EDUCATION CENTRE) శిక్షణను ఇవ్వాలి.

# పొడి చెత్త రకాలు






1.చిత్తు కాగితాలు, 2.ప్లాస్టిక్ సంచులు కవర్లు,3. గాజు సీసాలు,4.పనికిరాని గుడ్డముక్కలు,5.చెప్పులు బ్యాగులు 6.వాటర్ సీసాలు మరియు శీతల పానీయాల సీసాలు, 7.సబ్బు,గుట్కా,షాంపు,బిస్కెట్,పాలు కవర్లు,8.పాడైన బ్యాటరీలు ఎలెక్ట్రికల్ పరికరాలు,9. గట్టి అట్టలు,థర్మాకోల్ వస్తువులు,10.టూత్పేస్ట్,పౌడర్ ఆయిల్ డబ్బాలు,11.ఇనుప,స్టీలు వస్తువులు,12.బల్బులు,ట్యూబ్ లైట్ లు.

# తడి చెత్త రకాలు.







1.పశువుల పేడ, 2.మిగిలిన అన్నం ,3.కూరలు,4.అన్నం తిన్న తరువాత మిగిలిన వ్యర్థాలు,5.పువ్వులు,6.కూరగాయలు.7.పనికి రాణి చీపుర్లు,కాచిన టీ,కాఫీ పొడి ,8.వంట గదిలో ఉత్పత్తి అయ్యే వ్యర్ధ పదార్ధములు,9.పెరటి నుండి మరియు పంట నుంచి వచ్చే ఆకులు,మొక్కలు,10. పండ్ల తొక్కలు,11.పచ్చ గడ్డి,ఎండు గడ్డి,12. అన్ని రకములు చనిపోయిన చిన్న కీటకములు,పురుగులు.

# ఆపరేషన్ జీరో వెస్ట్ విధానము (OZM)

గ్రామంలో గల వీధులలో,కాలువలలో,చెరువు గట్ల పైన,వివిధ ప్రదేశాలలో గుట్టలు గుట్టలుగా పేరుకు పోయిన చెత్తను,ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసుకొని,ఆయా స్థానాలలోనే వేరు చేసి సేకరించు కోవాలి,వీటిని బెల్లు క్రింద కట్టుకొని అమ్ముకోవాలి.ఇంకా మిగిలిన చెత్త గుట్టలను సూపర్ పాస్పేట్ వేసి భూమిలో కలిసే విధంగా చర్యలు తీసుకోవాలి.ఈ విధంగా చర్యలు వీధులలో,కాలువలలో,బహిరంగ ప్రదేశాలలో ఎక్కడా కూడా పేపర్లు,పాలిథిన్ కవర్లు,వివిధ రకాల చెత్త లేకుండా క్లీనింగ్ కనిపించేటట్లు చేసే విధానాన్నే ఆపరేషన్ జీరో వెస్ట్ విధానం అని అంటారు.



# ఊబరైజేషన్ విధానం

తక్కువ ఖర్చుతో ప్రత్యామ్నాయ విధానాలతో పెద్ద ఎత్తున వ్యాపార ధోరణి లో చేయు నిర్వహణ విధానాన్ని ఊబరైజేషన్ అని అంటారు.తడి చెత్త తక్కువ మొత్తంలో గ్రామము నుంచి రావడం, SWPC నిలకడకను నిరాటకంగా కొనసాగించడానికి, అలాగే వీధులలో పేడ,గడ్డి వంటివి శుభ్రతకు అడ్డంకి కావడం వంటి కారణాల రీత్యా మరియు పెద్ద మొత్తంలో వర్మీ ఎరువు తయారీ చేసి రైతులకు అందించాల్సిన అవసరం రీత్యా ఊబరైజేషన్ విధానాన్ని గ్రహించడం జరిగింది.ఈ విధానంలో పెద్ద ఎత్తున పేడ ,పేడతో కూడిన గడ్డిని రైతుల నుండి సేకరిస్తాము.సేకరించిన అనంతరము వాటిని నాడెప్ కంపోస్ట్ విధానంలో వానపాముల ద్వారా వర్మీ ఎరువును తయారు చేసి,ఉత్పత్తి యైన ఎరువు లో 30% నుండి 50% వరకు ఎరువును రైతులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.ఇలా చేయడం వలన ఊరిలో చెత్త ఉండదు.సారవంతమైన వర్మీ ఎరువును తయారు చేసి రైతులకు అందించవచ్చును. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామంలో ఉన్న రైతులతో మాట్లాడి ఒప్పందము చేసుకొని సంబందిత రిజిష్టర్ లో



నమోదు చేయవలెను.

# నాడెప్ విధానం

నాడెప్ విధానాన్ని మొదటి సారిగా నాడెప్ కాకా గా పేరు గాంచిన గాంధేయ వాది అయిన శ్రీ N.D.పండరిపాండే అనే రైతు మొదటిసారిగా ఈ విధానాన్ని అనుసరించారు.ఈ విధానంలో వ్యవసాయ వ్యర్థాలు,పేడ వంటి వనరులను మామూలుగా ఉపయోగించే కంటే మాగ బెట్టి వాడడం వలన మరింత సారవంతాన్ని పొందవచ్చు అని నిరూపితమైంది.మనం ఈ రకమైన నాడెప్ తొట్టెలను ఉపాధి హామీ పథకం ద్వారా కట్టుకోవచ్చును.10*6*3 అడుగుల కొలతలతో నిర్మించుకోవాలి.షెడ్ కు దగ్గరలో లేదా గ్రామ పంచాయతీ స్థలాలో గాని నిర్మించుకోవాలి.ఈ తొట్లలో మనం గ్రామంలో గల కుటుంబాలు, షాపులు, మార్కెట్ లు మొదలైన సంస్థల నుంచి సేకరించిన వంట గది వ్యర్థాలు,పండ్లు,కూరగాయలు వంటి తడి చెత్త,ఊబరైజేషన్ ద్వారా సేకరించిన పేడ ,పేడతో కూడిన గడ్డి,వ్యవసాయ వ్యర్థాలు,ఆకులు మొదలైన వ్యర్థాలను రోజువారి ప్రాతిపదికన నాడెప్ తొట్లలో వేసుకొని,నిండిన అనంతరం మట్టితో అలుకుకొని రెండు నెలలపాటు మాగ పెట్టుకొని సాధారణ ఎరువును తయారు చేసుకోవాలి.తదనంతరం వర్మీ కంపోస్టు తోట్లలలో ఈ ఎరువును వేసుకోవాలి.





# బెడ్ ప్రిపరేషన్,వానపాముల విడుదల :

ఘన వ్యర్ధ పదార్ధములు నిర్వహణ కేంద్రంలో నిర్మించిన 15x*4x*25 అడుగుల కొలతలు గల తొట్టెలో మొదట ఎండిన కొబ్బరి డొక్కలును ఒకదాని ప్రక్కన ఒకటి పేర్చిన తరువాత,దాని పై 4అంగుళములు ఎత్తుకు గడ్డిని లేదా చీకిన పేడ లేదా ఎండిన ఆకులను వేసి బెడ్ ను సిద్ధం చేసుకోవాలి,దాని పై మొత్తంగా గాని లేదా పరాలు పొరలుగా ఊబరైజేషన్ లో సేకరించి నాడెప్ లలో ఉంచిన చెత్తను వర్మీ కంపోస్ట్ తొట్టెలలోకి తీసుకురావాలి.ఇందులో వానపాములను అడుగునకు కేజీ చొప్పున లేదా చదరపు మీటరకు వేయి చొప్పున వదులుకోవాలి.




# వర్మీ కంపోస్ట్ తయారు మరియు సేకరణ విధానం

గ్రామములోని ఇంటి నుండి ఆకుపచ్చ బుట్టలలో సేకరించిన కుళ్ళే స్వభావం కల చెత్తను మరియు ఊబరైజేషన్ ద్వారా సేకరించిన పేడ,పేడ తో కూడిన ఆకులు, వీధులలో పేడ వంటి ఘన వ్యర్ధ పదార్ధములను నిర్వహణ కేంద్రములో నిర్మించినటు వంటి నాడెప్ కంపోస్టు పిట్లలో సుమారు రెండు నెలల పాటు వేసి ఉంచాలి,రెండు నెలల అనంతరం మాగిన చెత్తను షెడ్ లో గల ముందే బెడ్ ప్రిపేర్ చేసుకొని సిద్ధంగా ఉంచుకొన్న వర్మీ కంపోస్ట్ తొట్టెలలోకి తీసుకు వచ్చి వానపాములను వదలాలి.ఇలా వదిలిన అనంతరం రోజు పేడ నీళ్ళు జల్లుతూ ఉండాలి.





## రోజువారి పరిచర్యలు :

పేడను నీటిలో కలిపి పల్చగా కల్లాపు చల్లాలి.ఆపైన గోనె సంచులను పూర్తిగా కప్పాలి.అగోనె సంచులపై వేసవిలో రెండు పూటల మిగిలిన కాలాలలో రోజుకు ఒక పూట మొక్కలకు నీరు పోసే "రోజ్ కెన్"తో సంచులు పూర్తిగా తడిసేలా తడుపుతూ ఉండాలి.ఈ విధముగా 45-50 రోజుల వరకు తడుపుతూ ఉండాలి.రోజు నీళ్ళు చల్లటం వలన తొట్టె లోని వానపాములు పైకి క్రిందికి తిరుగుతూ ఆహారాన్ని తిని మలంను విసర్జిస్తాయి,ఇది కనికెలు రూపంలో ఉంటుంది.ఇలా 45-50 రోజుల అయ్యేసరికి చెత్త అంతా కాఫీ పొడి రంగులోకి మారుతుంది.మనం వర్మీ కంపోస్ట్ తయారు అయినట్లుగా గ్రహించవచ్చును.అలా గ్రహించిన అనంతరం నీరు చల్లడం ఆపేయాలి.అప్పుడు వానపాములు కొబ్బరి డొక్కలు క్రిందకు చేరుతాయి.వర్మీ తొట్టెలో గల ఎరువును బోర్లించి శంఖం ఆకారంలో పోగుచేసి ఒకరోజు ఉంచాలి,అప్పుడు ఆ ఎరువులో ఏమైనా వానపాములు ఉంటే క్రిందకి వెళ్ళిపోతాయి. ఆ తర్వాత పై విధంగా పోగు చేసిన ఎరువును నేలపై ఒక టార్పాలిన్ పరచి,దాని పై ఈ ఎరువును పలుచగా ఆరనివ్వాలి.ఆరిన ఎరువును ఇసుక జల్లించే సన్నని జల్లెడతో నెమ్మదిగా జల్లిం చాలి.ఎరువు క్రిందకి పడుతుంది,జల్లెడపై మిగిలిన వానపాములు,గుడ్లును తిరిగి వేరే తొట్టెలో వేసి రెండవ సారి వర్మీ కంపోస్ట్ తయారీ కొరకు ఉపయోగించాలి.తయారు అయిన ఎరువును నీడలో సంచులలో ఎత్తుకొని నింపి చేతితో కుట్టే కుట్టు మిషన్ తో కుట్టుకొని,సంచి పై తయారు తేది,బ్యాచ్ నెంబరు,బరువును ముద్రించాలి. అనంతరం మార్కెట్ చేసుకోవాలి.ప్రతి బ్యాచ్ ఉత్పత్తిలో ఒక కే.జీ సాంపిల్ వర్మీ కంపోస్ట్ ను నాణ్యతా పరీక్షలు చేయించాలి.తద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యత తెలిసి మార్కెటింగ్ మరియు ధర నిర్ణయం సులభమవుతుంది.

## వర్మీ కంపోస్ట్ వినియోగం మరియు మార్కెటింగ్ :

వర్మీ కంపోస్ట్ ప్యాకింగ్ అనంతరం,తయారైన ఎరువులో 50% ఎరువును ఊబరైజేషన్ లో భాగంగా పేడను సేకరించిన రైతులకు ఇవ్వాలి.మిగిలిన ఎరువును స్థానికంగా అమ్ముకోవచ్చును,లేదా మార్క్ ఫెడ్ ద్వారా గాని లేదా ఆన్లైన్ మార్గాలు అయిన అమెజాన్,ఫ్లిప్ కార్ట్,OLX ద్వారాను మరియు అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ (APM) వెలుగు వారి ఆద్వర్యంలో నడుసున్న అవెన్యూ ప్లాంటేషన్ కొరకు గాని అమ్మకం జరుపుకోవచ్చును.మన ..................గ్రామ పంచాయతీ నుండి 55 టన్నులు కంపోస్ట్ తయారు చేసి ఏ.పి మార్క్ ఫెడ్ కు 29 టన్నులు, MGNREGS అవేన్యూప్లాం టేషన్ కు 7 టన్నులు, వినియోగదారులకు 8 టన్నులును ,మరియు రైతులకు ఇవ్వటం జరిగినది.ఈ

విధంగా గ్రామ పంచాయతీకి వర్మీ కంపోస్ట్ అమ్మకం ద్వారా ఆదాయం సమకూర్చుకోనుట జరిగుతుంది.

 

# వర్మీ ఎరువుకు ఉండాల్సిన ప్రామాణికాలు:

కేంద్ర వ్యవసాయ శాఖ వారి బయో ఫెర్టిలైజర్ మరియు ఆర్గానిక్ ఫెరిలైజర్స్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారం క్రింది ప్రామాణికాలు ఉండాలి.

1. తేమ శాతం (బరువు) -15 నుండి 25%
2. రంగు - ముదురగోధుమ రంగు నుండి నలుపు
3. వాసన - దుర్వాసన లేకుండా
4. పరిమాణం - 4mm జల్లెడతో జల్లిస్తే 90% ఎరువు జల్లించబడాలి.
5. సాంద్రత - ఒక గ్రాము వర్మీ ఎరువు/0.7 నుండి 0.9 క్యూబిక్ సెం.మీ
6. సేంద్రియ కర్బన శాతం – బరువుపై సుమారు 1.8%
7. ఫాస్ఫేట్ (P205)శాతం – బరువు పై కనీసం 0.8%
8. పొటాషియం (K2O) -కనీసం 0.8%

# వర్మి కంపోస్ట్ ఎరువు విశిష్టతలు :

- వర్మీ కంపోస్ట్ ఎరువులో సాధారణ ఎరువు కంటే 4 రెట్ల అధిక పోషకాలు ఉంటాయి.
- తాజా వానపాము విసర్జనంలో నైట్రోజన్ 5రెట్లు ,ఫాస్ఫేట్ 7రెట్లు,పోటాష్ 11 రెట్లు అధికంగా ఉండును,అలాగే సూక్ష్మ పోషకాలైన మాంగనీస్,జింక్,కాపర్,బోరాన్ లు పుష్కలంగా లభ్యమవుతాయి.
- భూమిని గుల్ల పరచి (POROSITYPOROSITY) గాలిని (AERATION)నింపుతుంది,నీటిని పట్టి ఉంచే స్వభావాన్ని,నీటి పారుదల (DRAINAGE)లను పెంచుతుంది.నేలగట్టి పడకుండా మెత్తగా ఉంచే టట్లు చేస్తుంది.

- భూమిలో తేమ శాతం పెంచి నీతివినియోగాన్ని తగ్గిస్తుంది.లవణాల కరుగుదలను తగ్గిస్తుంది.ఆయాన్ల మార్పిడి సామర్ధ్యాన్ని పెంచుతుంది.కలుపు పెరుగుదలను నివారిస్తుంది.
- విత్తనాల మొలకెత్తే రేటును,పండ్లు రుచిని పెంచుతుంది.
- వర్మీ కంపోస్టులో అధికంగా వివిధ రకాల సూక్ష్మజీవులు ఉంటాయి.ముఖ్యంగా ఫంగై.యాక్టినోమైసిటిస్,అజటోబాక్టర్,రైజిబియం,నైట్రోబాక్టర్,ఫాస్పేట్ ను కరిగించే బాక్టీరియాలు అధికంగా అనగా 10 టు దిపవర్ 10కంటే అధికంగా ఉంటాయి.ఇవి మొక్కల వృద్ధిని నియంత్రణ కారులుగా పనిచేస్తాయి.అనగా ఆక్సిన్లు,జిబ్బరేల్లిన్ లు,సైటోకైనిన్ లు ,ఎథిలిన్లు ,ఆస్కార్బిక్ ఆసిడ్ లు ను ఉత్పత్తి చేసి మొక్కల వృద్ధి కారకాలుగా తోడ్పడతాయి.
- వర్మీ కంపోస్టులో అధికంగా వివధ రకాల సూక్ష్మజీవులు ఉంటాయి.ముఖ్యంగా ఫంగై,యాక్టినోమైసిటిస్,అజటోబాక్టార్,రైజోబియం,నైట్రోబాక్టర్,పాస్పేట్ ను కరిగించే బాక్టీరియాలు అధికంగా అనగా 10 టు డి పవర్ 10 కంటే అధికంగా ఉంటాయి.ఇవి మొక్కల వృద్ధి నియంత్రణ కారులుగా పనిచేస్తాయి.అనగా ఆక్సిన్లు,జిబ్బరేల్లిన్ లు ,సైటోకైనిన్ లు, ఎథిలిన్లు,ఆస్కార్బిక్ ఆసిడ్ లు ను ఉత్పత్తి చేసి మొక్కల వృద్ధి కారకాలుగా తోడ్పడతాయి.
- వర్మీ కంపోస్ట్ ఎరువులో అధికంగా " హ్యూమిక్ ఆసిడ్ "లు ఉంటాయి.దీనివలన వేర్ల పారగమ్యత పెరిగి వేరు వ్యవస్థ పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.
- వర్మీ కంపోస్టు ఎరువు వ్యాధి కారకాలు లేని (FREE OF PATHAGENS),విష రసాయనాలు లేని ఎరువు. ఎలా అనగా వానపాములు భార లోహాలు,పురుగు మందులతో కూడిన చెత్తను తిని, వాటిని జీర్ణించుకొని, విషరహితం (DETOXIFY) చేసి ఎరువును విసర్జిస్తుంది.
- వర్మీ కంపోస్ట్ లో జీవనాశాకాలు (BIOCIDEIS) ను కలిగి ఉండడం వలన, మొక్కలకు చీడలు (PEST) మరియు వ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది. సూక్ష్మజీవనాశకాలు(ANTIBIOTICS) ఉండడం వలన జీవసంబంద రక్షణ కారకంగా పంటలకు ఉపయోపడుతుంది.
- వర్మీ కంపోస్ట్ ఎరువు, అపిడ్స్,పురుగులు వంటి పంటలను ఆశించే కీటకాల వికర్షణ (REPEL) కారిగా పనిచేస్తుంది.తద్వారా పంట దిగుబడికి పరోక్ష కారకంగా తోడ్పడుతుంది.

# వర్మీ కంపోస్ట్ లో ఉండే పోషక వివరాలు :

## (NUTRIENTS IN VERMICOMPOST)

1. ఆర్గానిక్ కార్బన్ -11.6%
2. నైట్రోజన్ -1.06%

3. ఫాస్ఫరస్ - 0.6%
4. పొటాషియం -0.44%
5. కాల్షియం - 4.4%
6. మెగ్నీషియం – 0.33%
7. సోడియం – 0.1%
8. జింక్ - 0.06%
9. కాపర్ - 0.003%
10. ఐరన్ - 0.76%
11. మాంగనీస్ – 0.11%

## కావలసిన పరికరాలు:

1.బొగ్గుపార,2.దిమ్మెస,3. తవ్వుగల /బొరిగ, 4. రోజ్ క్యాన్ (Water can) 5.ముళ్ళ పార/ పంజో,6.గునపము 7.పైసా జల్లెడ,8.ఇసుక జల్లెడ,9.గోనె సంచి (నార సంచి )







# నిర్వహించవలసిన రికార్డులు

1. షెడ్ కాన్స్టిట్యూషన్ రిజిష్టర్
2. టూల్స్ అండ్ ప్లాంట్ రిజిష్టర్
3. SWPC క్యాష్ బుక్
4. హాజరు రిజిష్టర్
5. విజిటర్స్ రిజిష్టర్
6. వర్మీ కంపోస్ట్ స్టాక్ రిజిష్టర్
7. పొడి చెత్త అమ్మకం రిజిష్టర్

8. ఎట్ ఏ గ్లాన్స్ రిజిష్టర్
9. పశుపక్ష్యాదుల సంస్కార వాటిక నిర్వహించిన జంతువులు తేదీలతో కూడిన రిజిష్టర్
10. నోటిఫైడ్ కలెక్షన్ –సేల్-అద్దెలు తెలుపు రిజిష్టర్
11. హాజరు పట్టిక,

ఇంకా అవసరమైన ఇతర రిజిష్టర్ లు

# కావలసిన యంత్రాలు

# ప్లాస్టిక్ కట్టర్ / శ్రడ్డర్ కం గ్లాస్ పల్వరైజర్



60 మైక్రానుల కంటే మందము కలిగిన ప్లాస్టిక్,గ్లాస్ వంటి వస్తువులను ముక్కాలా చేయడానికి ఈ యంత్రాన్ని ఉపయోగిస్తారు. గ్రామములో దొరికే గాజు వస్తువులు,వాటర్ బాటిల్ వంటివి ఈ యంత్రం ద్వారా ముక్కలు చేసుకుంటాము.ఈ ముక్కలను రిసైకిల్ పరిశ్రమలో ముడి పదార్థాలుగా ఉపయోగించుకోవచ్చును. అలాగే వీటి రవాణా కూడా సులభతరం అవుతుంది.

# పాలథీన్ కట్టర్



60 మైక్రాన్ ల కంటే తక్కువ మందము కలిగిన పాలిథీన్ కవర్లు,సామగ్రిని చిన్న చిన్న ముక్కలుగా చేయుటకు ఈ యంత్రాన్ని ఉపయోగిస్తారు.దీని ద్వారా ప్లాస్టిక్ సంచులను శుద్ధి చేసిన అనంతరం ముక్కలుగా చేసి తారు రోడ్లలో తారుతో మిశ్రమం చేసి వీటిని ఉపయోగిస్తారు.తద్వారా పంచాయతీకి ఆదాయం,ఆరోగ్యం సమకూరుతాయి.

# ఇన్సినరేటర్



మహిళల ఋతు చక్రాల సమయం లో వాడే బట్టలు,సానటరీ ప్యాడ్ లు,హాస్పిటల్ వ్యర్థాలైన సూదులు,బ్యారేజ్ లు వంటి వ్యర్థాలను పర్యావరణానికి విఘాతం కలుగకుండా అధిక ఉష్ణోగ్రతల వద్ద కాల్చుటకు ఈ యంత్రాన్ని ఉపయోగిస్తారు.మహిళలు నేరుగాగాని,గ్రీన్ అంబాసిడర్ లకు గాని అందించాలి. దీని కొరకు గ్రీన్ అంబాసిడర్ లు రిక్షాలతో పాటు వేరుగా ఒక సంచిని తీసుకు వెళ్ళి అందులో ఈ వ్యర్థాలను వేసుకొని తీసుకురావాలి.వాటిని నైపుణ్యం తో కాల్చే ఏర్పాట్లు చేసుకోవాలి.దీని వలన అనారోగ్యాలు తగ్గుతాయి.గ్రామ పంచాయతీకి అవకాశం ఉన్నట్లయితే ఇలాంటివి రెండు,మూడు కొనుక్కొని అంగన్వాడి సెంటర్లు,విలేజ్ ఆర్గనైజేషన్ ఆఫీసులలో ఏర్పాటు చేయాలి తద్వారా మహిళలు, బాలికలు అందుబాటులో ఉంచినట్లు అవుతుంది మరియు మొహమాటం లేకుండా ఈ అవకాశాన్ని ఉపయోగించు కోగలుగుతారు.

# పశుపక్ష్యాదుల సంస్కార వాటిక (ABLG ANIMAL BIRD LAYING GROUND)

గ్రామ పంచాయతీ పరిధిలో పశుపక్ష్యాదులు చనిపోయినప్పుడు ఎక్కడపడితే అక్కడ




పడేయడం వలన అపరిశుద్ధ్యం,దుర్గంధం,అంటు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుంది.కావున పశుపక్ష్యాదుల సంస్కార నిర్వహణ సమర్ధవంతంగా ఉండాలి. దీని కోసం ప్రత్యేకంగా షెడ్ కు దగ్గరలో ప్రత్యేక స్థలంలోగాని లేదా స్మశాన వాటికకు దగ్గరలో గాని ఏర్పాటు చేసుకోవాలి.ఈ స్థలంలో పెద్ద,మధ్య,చిన్న పరిమాణంలో గల జంతువులను వేరు వేరుగా వాటికలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.అలాగే పెంపుడు జంతువులను ఆయా యజమానులే సంస్కార చేసేటట్లుగా, అనాధ జీవాలను గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సంస్కారం చేసే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలి.సాధారణ మరణం పొందిన జీవులను పాతి పెట్టాలి, వ్యాధితో మరణించే జంతువులను ఉప్పు,సున్నం వేసి పాతి పెట్టాలి.ఆంత్రాక్స్ వంటి ప్రత్యేకమైన జబ్బులతో చనిపోయిన వాటిని మాత్రమే కాల్చాలి.మిగిలిన అన్ని జంతువులను పూడ్చి పెట్టాలి.

# ప్రకటిత సేకరణ (NOTIFIED COLLECTION YARD)

గ్రామాలలో సాధారణ చెత్తతో పాటు,కొన్ని ప్రత్యేకమైన వ్యర్ధాలు,ఇందనాలు ఉత్పత్తి అవ్వడం జరుగుతుంది.వీటిని ఆయా ప్రదేశాలలో ఉంచడం వలన పారిశుధ్యం లక్ష్యాలను చేరలేము,కావున ఇలాంటి వనరులను నిల్వ కొరకుప్రత్యేక కేంద్రంను ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకు రంపపు పొట్టు,వరి ఊక,బొగ్గు,బూడిద,కొబ్బరి బొండాలు,కొబ్బరి డొక్కలు,కొబ్బరి పీచు,తాటి పండ్లు,బిల్డింగు మెటీరియల్,డేబ్రిస్ ,ఇతర వ్యవసాయ వ్యర్ధాలు వంటివాటిని గ్రామములో కాకుండా,ఈ కేంద్రంలో నిల్వ చేసుకోవచ్చును.స్వంత స్థలం లేని వారు అద్దె ప్రాతిపదికన ఈ స్థలంలో నిలవచేసుకోవచ్చు.ఎవరికి చెందిన వాటిని తిరిగి అమ్మకం ద్వారా



గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూర్చుకోవచ్చును.

# మోడల్ పంచాయతీగా మార్పు

మన ఈ గ్రామ పంచాయతీని మోడల్ పంచాయతీగా మారాలంటే తడి పొడి చెత్తలను సమర్ధవంతంగా నిర్వహిస్తూనే,ప్లాస్టిక్ రహిత గ్రామంగా,బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా,ఉద్యోగ,ఉపాధి,ప్రజల భాగస్వామ్యం వంటి అన్ని అంశాలలో 100 శాతం నిర్వహణ ద్వారా (చూడ చక్కని) గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం వుంది.కావున పంచాయతీలో గల అందరు ఉద్యోగులు (పంచాయతీ సిబ్బంది,ఫంక్షనల్ అసిస్టెంట్లు, వాలంటీర్లు, ఉపాద్యాయులు,MGNREGS,వెలుగు,Medical & Health),విద్యార్ధులు,వ్యాపారులు,రైతులు,స్వచ్ఛంద సంస్థలు,కార్యకర్తలు మరియు స్థానిక



నాయకులు










# అనుబంధం

# గ్రామ పంచాయతీ –పంచాయతీ రాజ్ చట్టం :

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం

1. సెక్షన్ 40 ప్రకారం
   పారిశుద్ధ్య నిర్వహణ గ్రామ పంచాయతీ భాద్యత
2. సెక్షన్ 45 –రూల్ 6ప్రకారం
   దహన వాటికలు నిర్వహణం క్లైం చేయని మృత కళేబరాలకు సంస్కారం చేయు భాద్యత గ్రామ పంచాయతీదే.
3. సెక్షన్ 53 ప్రకారం

   గ్రామ పంచాయతీ పరిధిలో గల పోరంబోకు స్థలాలు పంచాయతీ కే చెందుతాయి,అట్టి స్థలాలలో చెత్త వేసినట్లుయితే అట్టి వారిపై చర్యలు తీసుకోవచ్చును.

4. సెక్షన్ 94 ప్రకారం
   గ్రామ ప్రజలు వారి స్వంత స్థలంలో చెత్త వేసిన తొలగించే అధికారం గ్రామ పంచాయతీకి కలదు, దీనికి అయ్యే ఖర్చు మొత్తం ఆ యజమానియే భరించాలి.

5. సెక్షన్ 94 అనుసూచిక 271 ప్రకారం

పారిశుధ్యానికి విఘాతం కలిగించే వారికి జరిమానాలు విధించే అధికారం గ్రామ పంచాయతీకి కలదు.

6. సెక్షన్ 249,రూల్ నెంబర్ 4 ప్రకారం
గ్రామ సర్పంచ్ తన విధుల నిర్వహణలో ఆశక్తుడైనట్లైతే ఆ వ్యక్తిని పదవి నుంచి తొలగించే అధికారం ప్రభుత్వానికి కలదు.

# 5- ఆర్ ల వ్యూహం :

## 1. రేఫ్యూజ్ (తిరస్కరించుట)

పర్యావరణంనకు హాని కలిగించే వస్తువులను తిరస్కరించాలి
ఉదాహరణకు –పాలథిన్ బ్యాగులు వాడుట,ఇచ్చుట,తీసుకోవడం తిరస్కరించాలి.

## 2. రెడ్యూస్ (తగ్గించుట )

వృధాను తగ్గించుట
ఉదాహరణకు –అన్నం,కూరలు వంటి వాటిని అధికంగా పారబోసి వృధా చేయరాదు.

## 3. రీ-యూజ్ (తిరిగి వినియోగం )

మరల మరల ఉపయోగించడానికి అవకాశం ఉన్న వాటిని తిరిగి ఉపయోగించాలి
ఉదాహరణకు- మిగిలిన ఆహార పదార్ధాలను పశువులు,పేద వాల్లకు ఇవ్వడం

- పాడైన చెక్క టేబుల్ ని తిరిగి ఇంకొక వస్తువుగా మార్చుకోవడం
- ప్లాస్టిక్ బాటిల్ లను ఇసుక నింపి ఇటుకులకు బదులుగా వాడడం,నీటితో నింపి మొక్కలకు నీరు పోయుటకు ఉపయోగించుకోవాలి.

## 4. రీ- సైకిల్ (తిరిగి ఉత్పత్తి చేయుట)

చిన్న చిన్న మార్పుల ద్వారా తిరిగి ఉత్పత్తి చేసి వాడడం
ఉదాహరణకు- పాత పేపర్లను కవర్లుగా తిరిగి ఉత్పత్తి చేయుట

- ఆహార పదార్ధాలతో వడియాలు చేసుకోవడం
- పాలథిన్ కట్టర్ సంచుల ముక్కలను తారు రోడ్లలో వాడడం
- వానపాముల ద్వారా కుళ్ళే చెత్తను వర్మీ కంపోస్ట్ గా మార్చడం
- పాలథిన్ కవర్లను రీ –సైకిల్ చేసి ఉపయోగించడం

## 5. రిసోర్స్ (వనరుగా మార్చడం )

- వస్తువులను,చెత్తను కొన్ని పద్ధతుల ద్వారా శక్తి వనరులుగా మార్చుకోవాలి.
- ఉదాహరణకు –చెత్త నుండి విద్యుత్ తయారు చేయడం., వేస్ట్ –టూ- ఎనర్జీ అని చెప్పవచ్చును.

## చెత్త నుండి సంపద పొందడం ఎలా?

1. పొడి చెత్తను అమ్మడం ద్వారా
2. వర్మీ కంపోస్ట్ అమ్మడం ద్వారా
3. చెత్త సేకరణకు కుటుంబాలు,షాపుల నుండి రుసుం వసూలు చేయుట
4. అపరాధ రుసుములు వసూలు చేయుట ద్వారా
5. నోటిఫైడ్ కలెక్షన్ యార్డులో అద్దెను వసూలు చేయుట ద్వారా
6. కాలువలు లో చేత్తతీయుట తగ్గుదల ద్వారా ఆదాయం మిగలడం ద్వారా

## తీసుకోవాల్సిన పదజాలం

SWM – SOLID WASTE MANAGEMENT
SWPC- SOLID WEALTH PROCESSING CENTRE
ZWPP – ZERO WASTE PANCHAYAT PROJECT
OZM –OPERATION ZERO WASTE MANAGEMENT

## 18రకాల పరామితులు (పారా మీటర్లు )

1. Shed with Watchman (షెడ్ నిర్మాణము మరియు వాచ్ మెన్ నియామకము )
2. Ward Committees formation &Their Exposure Visit to Model GPS (వార్డు కమిటీల ఏర్పాటు )
3. Positioning and Training of Grama Panchayat Mobilisers @ 1 Per 2500 to Population along with provision of Bicycle (ప్రతి 2500-3000 జనాభాకు గాను ఒక గ్రామ పంచాయతీ మోబిలైజరూ నియామకం,ట్రైనింగ్ మరియు సైకిల్ ఇచ్చుట )
4. Procurement of Tricycle @ 1 per One thousand Population (1000 జనాభాకు ఒక రిక్షాను సమకూర్చుకోనుట )
5. GREEN AMBASSADORS WAGES,ESTIMATES GENERATION AND PAYMENT OF WAGES FROM MGNREGS (MGNREGS నుండి హరిత రాయబరుల వేతనాలకు అంచనాలు తయారీ మరియు వాటి బిల్లులు చెల్లింపు)
6. Earth Worms Seeding and Vermi Compost preparation (వానపాములను వదులుట మరియు వర్మీ కంపోస్ట్ తయారీ )

7. Daily Collection of Kitchen Waste from House Holds (వంటింటి వ్యర్థాలను ప్రతి రోజూ సేకరించుట )
8. Daily Collection of Food Waste from Hotels,Hostel and School (ఆహార వ్యర్థాలను ప్రతి రోజు హొటల్,పాటశాలలు మరియు హాస్టల్ ల నుండి సేకరించుట )
9. Collection of Fruit and Vegetable Waste.(పండ్ల మరియు కూరగాయలు వ్యర్థాలను సేకరించుట )
10. Collection of Cattle Dung on streets.(రోడ్ల పైనున్న పశువుల పేడ సేకరణ )
11. Agreement with Farmers for supply of Dung (పేడ సరఫరా కోసం రైతులతో ఒప్పందం )
12. Collection of Waste from Trees and Agricultural Residues. ( వ్యవసాయ అవశేషాలు,చెట్టు ఆకులు ప్రతి రోజూ సేకరించుట )
13. Segregation and Mianatenance of Dry waste (Operation Zero Waste (OZM))(పొడి చెత్త వేరు చేయుట మరియు నిర్వహణ )
14. Incinerator @ 1 per GP ( ఇన్సినరేటర్ ఏర్పాటు )
15. Sale of Vermi COmpost and Dry Waste (వర్మీ కంపోస్ట్ మరియు పొడి చెత్త అమ్మకం )
16. Animal and Bird Laying Ground (ABLG) (పశుపక్ష్యాదుల శ్మశాన వాటిక ఏర్పాటు )
17. Notified Collection yard (N.C.Y) (ఇంధన వనరుల నిల్వ కేంద్రం ఏర్పాటు (NCY)
18. Plastic Shredder and Glass pulveriser @ 2 to 3 per Mandal (optional) in Selected GP only) (ప్లాస్టిక్ శ్రద్దర్ కం గ్లాస్ పల్వరైజర్ లను ప్రతి మండలములో 2 లేదా 3 ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలలో ఏర్పాటు )



DONT DO

# ధన్యవాదములు